**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 21 సెప్టెంబర్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తూర్పుగోదావరి జిల్లాలో పోలవరం నిర్వాసితుల సమస్యల తక్షణం పరిష్కార నిమిత్తం...**

**ఆర్యా,**

పోలవరం ప్రాజెక్టు వలన ముంపుకు గురయ్యేటటువంటి మండలాల్లో నేను, మా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు శ్రీమతి బృందాకరత్ పర్యటించాము. మేము గమనించిన అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

**(1)** దేవీపట్నం మండలంలో పెద్దగూడెం, కేతనాపల్లి, తాలూరు, కొక్కెరగూడెం కొండమొదలు గ్రామాల్లో 5 ప్రాథమిక పాఠశాలలు, ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల గత ఆగష్టులో మునిగిపోయి నీళ్ళలో ఉన్నాయి. ప్రత్యామ్నాయంగా ఈ స్కూళ్ళను మరోచోట ఏర్పాటు చేయలేదు. పూడిపల్లి గ్రామాన్ని గోకవరం మండలం కృషునిపాలెం తరలించారు కానీ స్కూల్ మాత్రం తరలించలేదు.

**(2)** చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక నాలుగు మండలాల్లో కాపర్ డ్యామ్ నిర్మాణం కారణంగా వరదలు వచ్చిన 3 నెలలు ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ ఉన్నత స్కూళ్ళు సుమారు 100 వరకు మునిగిపోతున్నాయి. వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

**(3)** నిర్వాసిత గ్రామాల వారికి నిర్మిస్తున్న పునరావాస కాలనీలు, అలాగే వారికి కేటాయిస్తున్న భూములు కూడా ముంపుకు గురవుతున్నాయి. దీనిని నివారించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

ఉదా:- 1. వి.ఆర్.పురం, తుష్టివారిగూడెం గ్రామం వారికి ఎటపాక మండలం కాపవరం గ్రామంలో ప్రతిపాదించారు. కాపవరం చుట్టూ ముంపు గ్రామాలే. కనుక కాపవరం నివాసయోగ్యం కాదని తుష్టివారిగూడెం వారు ఫిర్యాదు చేశారు. 2. కూనవరం మండలం బొజ్జరాయి గూడెం గ్రామానికి ఎటపాక మండలం రాయనపేట వద్ద పునరావాస కాలనీ నిర్మించారు. గత ఏడాది వరదలకు ఈ కాలనీ చుట్టూ వరద నీరు చేరింది. వీరికి కేటాయించిన సాగు భూములు మొత్తం మునిగిపోయాయి. పునరావాసం ఈ రీతిగా లోపంభూయిష్టంగా ఉన్నది. విచారించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

**(4)** గ్రామాల చుట్టూ నీరు చేరి ముంపుకు గురయినా గ్రామాలు మునగలేదనే సాకుతో చాలా గ్రామాలను ముంపు జాబితాలో చేర్చడంలేదు. ఉదా:- విఆర్‌పురం మండలంలో రేఖపల్లి, రాజుపేట, వడ్డిగూడెం గ్రామాలను ముంపు జాబితాలో చేర్చలేదు. వెంటనే దీనిని సరిదిద్దాలి.

**"త్రిప్పి చూడగలరు"**

అలాగే వి.ఆర్.పురం మండలంలోని కొటారి గొమ్ము గ్రామం గతనెల ఆగష్టులో మునిగిపోయింది. ముంపు గ్రామాల జాబితాలో కూడా ఉన్నది. గ్రామస్తులను నిర్వాసిత కాలనీకి వెళ్ళమంటున్నారు. గ్రామస్తులు సాగు చేస్తున్న భూములు ముంపులో లేవు. కానీ సాగు చేయడం సాధ్యంగాదు. అలాంటి భూమికి నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించలేదు. నష్టపరిహారం ప్రకటించాలని కోరుతున్నాము.

(5) 18 సంవత్సరాలు నిండిన పోలవరం నిర్వాసితులకు కటఆఫ్ డేట్ పున:పరిశీలించాలని కోరుతున్నాము. ఎప్పుడో నిర్ణయించిన కటాఫ్ డేట్ వల్ల చాలా మంది నష్టపోతున్నారు. పునరావాస కాలనీ పూర్తిచేసి నిర్వాసితులను తరలించే తేదీని కట్ ఆఫ్ డేట్‌గా నిర్ణయించాలి.

(6) కాఫర్ డ్యామ్ వల్ల నీరు ఎగదన్ని చాలా గ్రామాల్లో ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయి. అందువల్ల దీనికి ప్రాధాన్యత ఇచ్చి నష్టపరిహారం చెల్లించాలి. పునరావాసానికి ప్రాధాన్యతనివ్వాలి.

(7) భూమికి బదులు భూమి ఆవాస ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వాల్సి ఉన్నా కొన్నిచోట్ల అలా ఇవ్వలేదు. ఇచ్చిన భూమి కొన్నిచోట్ల వ్యవసాయయోగ్యంగా లేదని ఎస్టీ కమీషన్ కూడా పేర్కొన్నది. విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

(8) అటవీ కమ్యూనిటీ చట్టాలను వర్తింపజేయడం లేదని స్థానికంగా గిరిజనులు ఆరోపణ చేశారు. అధికారులను అడిగినా సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు. దీనిమీద విచారణ జరపాలని కోరుతున్నాము.

(9) పునరావాస కాలనీలను వారు నివసించిన పల్లె తరహాలోనే నిర్మించాల్సి ఉన్నా అలా చేయలేదని స్థానికులు పేర్కొన్నారు.

(10) పునరావాస కల్పనకు ముందే అటవీ హక్కుల చట్టం క్రింద వారికేమి లభిస్తాయో పరిశీలించి అన్ని అందించే వరకు గిరిజనులను గ్రామాల నుండి తరలించడం సరైంది కాదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(11) గిరిజనులకు వ్యవసాయంకోసం వ్యక్తిగత పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కమ్యూనిటీ అంతటికి కలిపి రాష్ట్ర ప్రభుత్వం కొన్నిచోట్ల భూమిని ఇస్తోందని ఎస్టీ కమీషన్ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. పరిశీలించాలని కోరుతున్నాం.

(12) పునరావాసంపై కేంద్ర జలశక్తి కార్యదర్శి ప్రతినెలా సమీక్షించాలని, ఎస్టీ కమీషన్ చేసిన సిఫార్సులు అమలయ్యేలా చూడాలని కోరుతున్నాము.

(13) 2013 భూసేకరణ చట్టం ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలతో పాటు 23 రకాల మౌలిక వసతులు నిర్మించిన అనంతరమే గ్రామాలను తరలించాలని కోరుతున్నాము.

(14) కాలనీల నిర్మాణంలో నాణ్యత పాటించలేదు. లీకేజిలు, ఇతర మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని రాష్ట్ర పభుత్వాన్ని కోరుతున్నాము.

(15) కెజిబివి విద్యాలయాలు మహిళా టీచర్లు 260 మంది 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. వీరికి జి.వోలు ఉన్నా, మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయలేదు. జి.వో.నెం.24, 40లలో కెజిబివి టీచర్లకు టైమ్ స్కేలు వర్తింపజేయాలి.

**కేంద్ర బిజెపి ప్రభుత్వం పునరావాసం బాధ్యత తనది కాదని తప్పుకోవడం భావ్యం కాదు. కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టడానికి అందరి మద్దతు కూడగట్టడానికి వీలుగా తగు చర్యలు చేపట్టాలని మిమ్ములను కోరుతున్నాము.**

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి